క్లుప్తంగా

బీఆర్ఎస్ కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : మండల పరిధిలోని జైకేసారం బీఆర్ఎస్ గ్రామశాఖ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నూతన అధ్యక్షుడిగా సమిరెడ్డి జనార్దన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన నియామకానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పందుల చంద్రయ్య, గంగదేవి రమేష్, ఎడ్ల దుర్గయ్య, కొర్పూరి లింగయ్య, కడవేరు చంద్రయ్య, సమిరెడ్డి వెంకట్‌రెడ్డి, బొంతల రమేష్, ఎస్‌కె.ఖాదర్, లింగస్వామి, సత్తయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల కమిటీ ఎన్నిక

మోత్కూరు : బీఎస్పీ మోత్కూరు మండల కమిటీని ఆదివారం ఆ పార్టీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు చింతకుంట్ల చింతయ్య హాజరై నియామక పత్రాలను అందజేశారు. అధ్యక్షుడిగా ఎర్రవెల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా బర్రె మహేష్, ప్రధాన కార్యదర్శిగా గనపాక నవీన్, కోశాధికారిగా ముక్కెర్ల కిరణ్, కార్యదర్శిగా జి.యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శోభబాలు, మండల కన్వీనర్ చిర్రగూడూర్ ప్రతాప్, జి.మనోహర్, జి.మహేష్, ముక్కెర్ల రామకృష్ణ, బొడ్డుపల్లి మైసయ్య, ఉదయ్, గజ్జెల్లి వినోద్ పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

రామన్నపేట : ఈ నెల 10న(మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ ప్రభుత్వశాఖల పనితీరుపై సమావేశంలో సమీక్ష నిర్వహిస్తామన్నారు.

కాంగ్రెస్ పార్టీ..

గుండాల : ఈ నెల 10న కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు టీపీసీసీ మెంబర్ అండెం సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో చేపట్టబోయే హాత్‌మే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. సమావేశానికి ముఖ్య కార్యకర్తలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కాచరాజుకు సన్మానం



కాచరాజును సన్మానిస్తున్న కామన్ డయాస్ సంస్థ నిర్వాహకులు

భువనగిరి : హైదరాబాద్‌లోని కేంద్రీయ గ్రంథాలయంలో ఆదివారం కామన్ డయాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కవిత పోటీల్లో భువనగిరి పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాచరాజు జయప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వహకులు కాచరాజుకు ప్రశంస పత్రం అందజేసి సన్మానించారు.

దూడల వెంకటేష్‌కు..

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణానికి చెందిన దూడల వెంకటేష్‌కు ఎన్‌సీసీలో జాతీయ అవార్డు లభించింది. ఆదివారం ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎండీ జైనుద్దీన్, శ్రీధర్, ఉపేందర్, రాములు, గౌస్, జానకిరాం, బాలయ్య, ఖాజా పాల్గొన్నారు.

అంజయ్యకు జాతీయ విశిష్ట సేవా పురస్కారం



అవార్డు అందుకుంటున్న చేతరాశి అంజయ్య

మోత్కూరు : జిల్లా రెడ్‌క్రాస్ సభ్యుడు చేతరాశి అంజయ్యకు జాతీయ విశిష్ట సేవా పురస్కారం లభించింది. ఆదివారం చిట్యాలలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో పుడమి సాహితి వేదిక తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పుడమి సాహితి వేదిక నిర్వాహకులు గిడుగు వెంకట నాగేశ్వరరావు, ఏనుడు శివ రామ ప్రసాద్, శివ శంకరయ్యలు పాల్గొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, ప్రజా భారతి గౌరవ సలహాదారు ఎస్.ఎన్.చారి, కాగితాల నర్సిరెడ్డి, జహంగీర్, యూటీఎఫ్ జిల్లా నాయకులు మెతుకు సైదులు, ఏ.వెంకటాచారి, తొర్ర ఉప్పలయ్య, జె.సుబ్రహ్మణ్యశర్మ, జేవీవీ జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, రెడ్‌క్రాస్ మోత్కూరు మండల చైర్మన్ కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డిలు అభినందనలు తెలిపారు.

డీఎస్పీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

చౌటుప్పల్ : దళిత్ శక్తి ప్రోగ్రాం రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా పట్టణ కేంద్రంలో డీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం సంతకాల సేకరణ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సాయికుమార్, అశోక్, గాలయ్య, నర్సింగ్, రాకేష్, సాయికుమార్, నరేందర్, నరేష్, శివ, శ్రీకాంత్, బీఆర్.సాయికుమార్, హిందు, చరణ్, రాజ్‌కుమార్, శ్రీకాంత్, లింగస్వామి తదితరులు ఉన్నారు.

ఆహ్లాదం.. ఆనందం

- జలాల్‌పురంలో లేక్ వ్యూ పార్కు
- 90 శాతం పనులు పూర్తి
- ఇప్పటికే గ్రామ సమీపంలో అర్బన్ ఫారెస్ట్ పార్కు ఏర్పాటు
- పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి



ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న లేక్ వ్యూ పార్కు



పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్‌జిమ్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురం ప్రముఖ పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దుకుంటోంది. చెరువు సమీపంలో ఏర్పాటు చేస్తున్న లేక్‌వ్యూ పార్కుతో సరికొత్త అందాలను సంతరించుకోనుంది. కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాలతో ఈ పార్కును అధికారులు జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం 90 శాతం పనులు పూర్తయ్యాయి. ఇప్పటికే జలాల్‌పురం సమీపంలో ఏర్పాటు చేసిన అర్బన్ ఫారెస్ట్ పార్కు, స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ ద్వారా గ్రామానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. లేక్‌వ్యూ పార్కు అందుబాటులోకి వస్తే గ్రామానికి పర్యాటకుల తాకిడి మరింత పెరగనుంది.

రూ.14.50లక్షల వ్యయంతో..

చెరువు పక్కన సువిశాల స్థలంలో రూ. 14.50 లక్షల వ్యయంతో లేక్‌వ్యూ పార్కు నిర్మిస్తున్నారు. అందులో ఓపెన్‌జిమ్, వాకింగ్‌ట్రాక్, చిన్న పిల్లల కోసం ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. అంతేకాక పార్కులో బుద్ధుడి విగ్రహం, ఫౌంటేయిన్, లాన్, గ్రీనరీ, రాక్ పెయింటింగ్, పర్యాటకులు కూర్చునేందుకు బెంచీలు, టాయిలెట్లు నిర్మిస్తున్నారు. పార్కు చుట్టూ ప్రహరీ, గేట్ ఏర్పాటు చేశారు.

బోటింగ్ ఏర్పాటుకు సన్నాహాలు

పర్యాటకులను ఆకట్టుకునే విధంగా చెరువులో బోటింగ్ సైతం ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అంతేకాక చెరువు మధ్య వరకు ఉడెన్ బ్రిడ్జి నిర్మించి అక్కడ నుంచి ప్రకృతి అందాలను తిలకించే విధంగా సెల్ఫీ పాయింట్(గజబు), రాత్రివేళలో మరింత సుందరంగా కన్పించే విధంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే జలాల్‌పురం కూడా మరో పర్యాటక గ్రామంగా గుర్తింపు పొందనుంది.

పర్యాటక గ్రామంగా అభివృద్ధి

చెరువు పక్కనే చిల్డ్రన్‌పార్కు, ఓపెన్ జిమ్ నిర్మిస్తున్నాం. పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామంలో ఇప్పటికే స్వామిరామానందతీర్థ గ్రామీణ సంస్థ, అర్బన్ ఫారెస్ట్ పార్కు ఉన్నాయి. తాజాగా నిర్మిస్తున్న లేక్‌వ్యూ చిల్డ్రన్‌పార్కు ఏర్పాటుతో పర్యాటక గ్రామంగా గుర్తింపు పొందనుంది.



– పర్నె రజిత మల్లారెడ్డి, సర్పంచ్, జలాల్‌పురం

జిల్లాలోనే మోడల్ పార్కుగా..

జిల్లాలోనే జలాల్‌పురం లేక్‌వ్యూ పార్కును మోడల్‌గా తీర్చిదిద్దుతున్నాం. కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఆట వస్తువులు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశాం. ప్లాంటేషన్, సుందరీకరణ పనులను పూర్తిచేసి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం.



–ఎ.బాలశంకర్, ఎంపీడీఓ, భూదాన్‌పోచంపల్లి

యాదాద్రి కొండపైకి ఆటోలు అనుమతించాలి



మాట్లాడుతున్న వీరయ్య

యాదగిరిగుట్ట: యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించాలని ట్రాన్స్ పోర్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వీరయ్య అన్నారు. ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల రాష్ట్ర సంఘర్షణ యాత్ర యాదగిరిగుట్ట పట్టణానికి ఆదివారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రీశుడి సందర్శన కోసం లక్షలాది మంది ప్రజలు వస్తున్నారని, వీరందరికి ప్రయాణ సౌకర్యం ప్రభుత్వం కల్పించడం లేదని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆటో, కారులకు అడ్డా స్థలాలు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 20లక్షల మంది రవాణ కార్మికులు ప్రభుత్వం ఉపాధి కల్పించకపోవడంతో స్వయం శక్తితో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు, రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ.పాషా, కల్లూరి మల్లేశం, ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి సుధాకర్, గోడ్డెటి యాదగిరి, కన్వీనర్ సుబ్బూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం మోత్కూరు మండల పద్మశాలి కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కార్మిక సంఘం నాయకులు పాశికంటి లక్ష్మీనర్సయ్య, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పోచం కన్నయ్య, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గంగుల రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి పోచం సోమయ్య, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వంగరి రాములు, చింతకింది చంద్రమౌళి, గుండు ప్రసాద్, ఎ.వెంకన్న, యాదగిరి, కనకసేన, భిక్షపతి, గంగేశ్వర్, గంజి గోవర్ధన్, గోవర్ధన్, రేగోటి యాదగిరి, చంద్రశేఖర్, ఎం.కృష్ణయ్య, రచ్చ సోమ నర్సయ్య, పసునూరి యాదయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



భువనగిరి : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి



వలిగొండ : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, టీఆర్ఎస్ పట్టణ కమిటి అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన ఉలిపే శిరిషకు రూ. 24 వేలు, జూకంటి సుభద్రకు మంజూరైన రూ. 22 వేల చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల బాలేశ్వర్,మోటే నర్సింహ, ఉద్దగిరి సైదులు, నారి లింగ స్వామి, శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేస్తున్న పద్మశాలి సంఘం ప్రతినిధులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వివేకానంద జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గోశిక బాలనర్సింహ, బడుగు శ్రీరాములు, బడుగు లక్ష్మయ్య, గోశిక స్వామి, గోశిక బాలరాజు, గోశిక నర్సింహ, గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష



దీక్షలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలని అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష ఆదివారం కొనసాగింది. కార్యక్రమంలో సామరాం రెడ్డి, బోడ లక్ష్మీ బాలయ్య, సంతోష్, ఆకుల వెంకన్న, బోడ సుదర్శన్, ఎలగందుల అంజయ్య, రసూల్, శంకరయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

భువనగిరి : విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి భువనగిరికి వచ్చిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఆదివారం పట్టణంలోని 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతిమహేష్, వార్డు టీఆర్ఎస్ అధ్యక్షుడు గాదె శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.

చినజీయర్ స్వామిని కలిసిన గాంధీగ్లోబల్ ట్రస్ట్ ప్రతినిధులు



చినజీయర్ స్వామితో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ సభ్యులు

చౌటుప్పల్ : గాంధీగ్లోబల్, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ట్రస్ట్ సభ్యులు ఆదివారం రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని సమతామూర్తి ఆశ్రమంలో త్రిదిండి చిన జీయర్ స్వామిని కలిశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు ఉజ్జిని మంజుల, కేవీబీ.కృష్ణారావు, వెన్‌రెడ్డి సంధ్య, తదితరులు ఉన్నారు.

దశరథ నాయక్ మృతికి సంతాపం

బొమ్మలరామారం : మండలంలోని కోమటికుంట తండాకు చెందిన మాలోతు దశరథ నాయక్ (34) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బాధిత కుటుంభానికి సంతాపం వ్యక్తం చేశారు. మృత దేహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ బహూకరణ

ఆలేరురూరల్ : ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఆదివారం రూ. 8 వేల విలువ జేసే మంచి నీటి వాటర్ ట్యాంక్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



పడిపూజలో పాల్గొన్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : పట్టణంలోని శబరినగర్‌లో గల శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం పడిపూజను నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ ఎంపీపీ అచ్చయ్యగౌడ్, నరోత్తంరెడ్డి, చింత రవి, రాజా పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారులు ఆదివారం ఇరుముడి పూజలు నిర్వహించారు. గురుస్వామి బెల్లి వెంకన్న ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఇరుముడి ధరించి శబరికి బయలు దేరారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్: రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి మండలం , జిల్లా కేంద్రంలో అడ్డా స్థలాలు కేటాయించాలని ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికుల సమస్యలపై చేపట్టిన కార్మిక సంఘర్షణ యాత్ర ఆదివారం భువనగిరికి చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నుంచి రైతు బజార్ వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రవాణా రంగ కార్మికులు నిత్యం ప్రమాదాలకు గురవుతుండడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయన్నారు. . రోడ్డు ప్రమాదాల్లో మరణించిన, గాయపడిన రవాణా రంగ కార్మికులకు ప్రమాద బీమా అందకుండా కేంద్రం కొత్రీలు పెడుతూ వాహనదారులపై అధిక పెనాల్టీలు వేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్. వీరయ్య, వీఎస్ రావు, పాషా, మల్లేశం, కృష్ణ, పాండు ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామన్నపేట : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు



చౌటుప్పల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని సిరిపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1987–88 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని ఆనాటి జ్ఞాపకాలను జ్ఞాపకం చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంపల పాండురంగారెడ్డి, చంద్రమౌళి, రంగయ్య, మునీర్‌అహ్మద్, నర్సయ్య, భగవంతరెడ్డి, యాదిరెడ్డి, తవుటం భిక్షపతి, దైవాదీనం పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు బీరువాను అందజేశారు. కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పా ల్గొన్నారు.



తుర్కపల్లి: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1986–87 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రమేశ్, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్, రాంబాబు, రాజు,అనిత, సునిత, రాణి, రాంబాబు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం అందజేత



భూదాన్‌పోచంపల్లి : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు



గుండాల : ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీటీసీ నరేష్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పాండాల రాములమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. రాములమ్మ మృతదేహాన్ని సర్పంచ్ పక్కీరు లావణ్య దేవేందర్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం పైళ్ల ఫౌండేషన్ ప్రకటించిన రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం బాల్‌రెడ్డి టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వాకిటి బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, దేవేందర్, కాసుల వీరేశ్, శివశంకర్, లింగాల నర్సింహ, మధు, దోసపాటి కృష, పోచయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన జూపల్లి రమేష్ ఆదివారం మృతి చెందాడు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్‌గౌడ్ బాధిత కుటుంభానికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మానుక రాజు యాదవ్, నందరాజ్ గౌడ్, వార్డు సభ్యులు జూపల్లి భూమయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన బద్దుల బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన మృతుడి కుటుంబానికి స్థానిక ఎంపీటీసీ కొర్న నరేష్ రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ పొన్నగాని అంజయ్య, కొర్న దావీదు, బోనాసు నాగన్న, పురుగుల నరేష్ పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని జంపల్లి గ్రామానికి చెందిన కోలాటం శిక్షణ కళాకారులకు ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ ఆదివారం రూ. 10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మూడావత్ వాణీవీరునాయక్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని రుస్తాపూర్ గ్రామంలో కుందారం విశ్వనాథం మృతి చెందాడు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు తేజస్వీని ఖిల్ రూ. 5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. బీజేపీ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పడాల శ్రీనివాస్ రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు.

మోత్కూరు : పట్టణంలోని సుందరయ్య కాలనీ, అంగడీబజార్లకు చెందిన నిరుపేదలు కొంతం లక్ష్మమ్మ, ఉప్పలయ్య, కొండా రాంమ్మూర్తిలకు ఆదివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలుమల్లు 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట సురేష్, ఉయ్యాల అంజయ్య, అవిశెట్టి రామచంద్రం, పి.శ్రీనివాస్, అవిశెట్టి రామచంద్రం, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, అవిశెట్టి కిరణ్, లోడె యాదగిరి, బందెల రవి, అన్నెపు నర్సింహ, ఖాజా, కూరెళ్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మగ్గాలకు పర్మినెంట్ జియో ట్యాగింగ్ ఇవ్వాలి

- తెలంగాణ చేనేత జన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం



మాట్లాడుతున్న కర్నాటి పురుషోత్తం

భూదాన్‌పోచంపల్లి: జిల్లాలో కొత్తగా ఇచ్చిన తాత్కాలిక జియో ట్యాగింగ్ మగ్గాలకు పర్మినెంట్ నంబర్లు ఇవ్వాలని తెలంగాణ చేనేత జన సమాఖ్య యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో సుమారు 1200 మగ్గాలకు తాత్కాలిక నంబర్లు ఇచ్చారని, వాటినన్నింటికి పర్మినెంట్ నంబర్లు ఇవ్వాలని అన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న జియో ట్యాగింగ్ దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని కోరారు. ప్రతి మంగళవారం, శుక్రవారం పోచంపల్లిలో ఏడీఓ చేనేత కార్మికులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. యారన్ సబ్సిడీ గ్రూప్‌లను కొనసాగించడంతో పాటు సబ్సిడీ డబ్బులను నేరుగా చేనేత కార్మికుల ఖాతాలో జమచేయాలని కోరారు. జియో ట్యాగింగ్ చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుల్లో చేనేత కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు చింతకింది రమేశ్, జిల్లా ప్రతినిధులు రాపోలు సత్యనారాయణ, వేశాల మురళి, గంజి చంద్రయ్య, బింగి భాస్కర్, మిర్యాల నాగార్జున, ఈపూరి విస్ణు, ఆటిపాముల మహేందర్, ఏలే శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ సంఘర్షణ యాత్రకు తరలిన నాయకులు

తుర్కపల్లి: భువనగిరిలో సీఐటీయూ ఆధ్వర్యంలో తలపెట్టిన రవాణా రంగ సంఘర్షణ యాత్రకు ఆదివారం శ్రీ గురు రాఘవేంద్ర ఆటో యూనియన్ నాయకులు తరలివెళ్లారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు, అధ్యక్షుడు బోయిని సత్తయ్య, గుండెబోయిన బలరాం ట్రాన్స్‌పోర్ట్ రంగం నాయకులు కట్కూరి వెంకటేశం, గుండెబోయిన రాజు దొమ్మేటి వెంకన్న, సోమన్న గణేష్ గుండెబోయిన కరుణాకర్ రమేష్, కాసరబోయిన శివకృష్ణ రుక్‌నాథం, ఎండీ చాంద్ పాషా ఎల్లేష్ రవి దశరథ పోచయ్య జ్వాల నాయక్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని ఫిర్యాదు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని 692 సర్వే నెంబర్‌లోని తన సొంత భూమిని కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ సంస్థపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత రైతు రెడ్డిరెడ్డి కరుణాకర్‌రెడ్డి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకుని హద్దురాళ్లను ధ్వంసం చేసి రాత్రిరాత్రే షెడ్డు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు.

ఘనంగా మేడె రాజీవ్‌సాగర్ జన్మదిన వేడుకలు

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడె రాజీవ్‌సాగర్ జన్మదిన వేడుకలను ఆదివారం తెలంగాణ జాగృతి యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కన్వీనర్ సకినాల వివేక్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్థానిక శారదా క్లినిక్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌దాస్ ప్రకాష్, గడ్డం యాదగిరి, సునీల్, సురేష్, నవీన్, బుంగ నరేందర్, వినయ్, మహేష్, ప్రశాంత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ పాలను పట్టుకున్న పోలీసులు

భువనగిరి: మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎరుకల భాస్కర్, బాలనర్సయ్య, నకిరేకంటి రాజు కల్తీపాలు విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో ఆదివారం తెల్లవారుజామున భువనగిరి ఎస్ఓటీ సీఐ నవీన్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులు తమ వాహనాలతో పరారీ కాగా, ఒకరిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి వాహనాన్ని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి కల్తీ పాలు తయారు చేసేందుకు ఉపయోగించే హైడ్రోజన్ పెరాక్సైడ్, డాల్పర్ ఫ్రెష్ మిల్క్ పౌడర్, హైడ్రోక్లోరిన్ యాసిడ్, మిక్సింగ్ రాడ్‌తో పాటు 120 లీటర్ల కల్తీ పాలను స్వాధీనం చేసుకున్నారు.

భక్తిశ్రద్ధలతో ఉర్సు

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల గ్రామంలో హజ్రత్ జిందెషా మదార్ వలి దర్గా ఉర్సును ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గంధం ఊరేగింపు నిర్వహించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సర్పంచ్ అరిగె సుదర్శన్, ఎంపీటీసీ వసంతబస్వయ్య, శ్రీనివాస్, షేక్ హుస్సేన్, సోం రమేష్, బాల్‌రాజు పాల్గొన్నారు.